క్లుప్తంగా

ఘనంగా సప్తమ వార్షికోత్సవం

ఒంగోలు మెట్రో: స్థానిక మంగమూరు రోడ్డులోని మర్రిచెట్టు కాలనీలో వెలసి ఉన్న పొలిమేర అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చక స్వామి హరికష్ణ స్వామి వారి మూలావిరాట్‌కు పంచామతాల అభిషేకం నిర్వహించారు. స్వామి వారి మూల విరాట్‌కు విశేషాలంకరణ గావించి సహస్రనాగవల్లి దళార్చన పూజలు నిర్వహించి స్వామికి మంగళ హారతులు ఇచ్చి మంత్ర పుష్పంతో భక్తులకు స్వామి దర్శన భాగ్యం వారికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాద వినియోగం చేశారు. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం వేద పురోహితులు పరాంకుశ చక్రవర్తి సువర్చలా సమేత అభయాంజనేయ స్వామికి శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఓబుల్ రెడ్డి నిర్వహణలో నిర్వహించారు.

ఎల్ఐసీని దెబ్బతీస్తున్న కేంద్ర విధానాలు

ఒంగోలు టౌన్: కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలతో ఎల్ఐసీ ఏజెంట్లకు, పాలసీదారులకు నష్టం కలుగుతోందని ఎల్ఐసీ ఏఓఐ ఒంగోలు బ్రాంచి అధ్యక్షుడు ఎం. వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఐసీ ఏజెంట్ల భద్రత, సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఎల్ఐసీ ఏజెంట్ల ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం బ్రాంచి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ ఎల్ఐసీలో తీసుకొని వస్తున్న సంస్కరణలు సంస్థకు హాని కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఇ-ఇన్సూరెన్స్ పాలసీలు ఆపాలని, పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. క్లెయిమ్‌లు, క్యాష్ కౌంటర్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించవద్దని కోరారు. ఏజెంట్ల సంక్షేమానికి బోర్డును ఏర్పాటు చేయాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ ధర్నాకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి పారా శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఏఓఐ నాయకులు బి. వెంకటరావు, చక్రవర్తి, ఎస్.హనుమంతరావు, నరసింహారావు, పురుషోత్తమరావు, కె.వి.కె ప్రసాద్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 24న ప్రతిభా పురస్కారాలు

ఒంగోలు: 2022-23 సంవత్సరానికి ప్రతిభా పురస్కారాలను సెప్టెంబర్ 24వ తేదీ అందజేయనున్నట్లు ప్రకాశం జిల్లా నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాతకమూరి మధుబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 56 మండలాల పరిధిలో పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంసెట్, నీట్, ఎంబీబీఎస్, స్పోర్ట్స్, తదితర రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ పురస్కారాలు అందజేయనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 9848575185ను సంప్రదించాలని కోరారు.

వార్డు మెంబర్లుగా 9 మంది నామినేషన్

కొత్తపట్నం: మండలంలో కొత్తపట్నం, అల్లూరు పంచాయతీ పరిధిలో 9 మంది నామినేషన్ దాఖలు చేశారు. కొత్తపట్నం 6వ వార్డుకు వైఎస్సార్ సీపీ బలపరిచిన పెద్ది కృష్ణారెడ్డి, టీడీపీ బలపరిచిన రామలింగం ఆదిలక్ష్మి, నాటారు అంజనేయులు, సీపీఐ బలపరిచిన అన్నవరపు శ్రీనివాసరావు పోటీ చేశారు. అల్లూరు 4వ వార్డుకు వైఎస్సార్ సీపీ బలపరిచిన బెంగులూరి వేణు, బెంగులూరి ప్రసాద్, డీడీపీ బలపరిచిన మేకా కిరణ్, బద్ది పూడి విజయ్‌కుమార్, బంకా కోటేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటరిన్గ్ అధికారులు అల్లూరుకు బి.తిరుపతయ్య, కొత్తపట్నానికి బీవీ ప్రతాప్‌రెడ్డి వారికి నామినేషన్ చేసిన అభ్యర్థులకు కొంటర్ ఫైల్ అందజేశారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బంకా శ్రీధర్, తంబి కాంతారావు, తంబి సురేష్, రాగాల బ్రహ్మయ్య, సురేంద్ర , పంచాయతీ కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

పాఠశాలకు వంటపాత్రల అందజేత

చీమకుర్తి: లయన్స్ క్లబ్ సహకారంతో చీమకుర్తిలోని రామ్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఎంఈఓ ఎస్.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గురువారం వంటపాత్రలు అందించారు. లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ బీ జవహర్ సహకారంతో వంటపాత్రలతో పాటు పాఠశాలలో స్పెషల్ గ్రాంట్ కింద రూ.4 వేలు కూడా అందించారు. పేరెంట్స్ కమిటీ సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం అంబటి వీరారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చలువాది రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ

ఒంగోలు సబర్బన్: వార్డు సచివాలయ సిబ్బందికి సాఫ్ట్ స్కిల్స్‌పై కేకే కంప్యూటర్స్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు గురువారం హాజరయ్యారు. సాఫ్ట్ స్కిల్స్‌లో తీసుకోవాల్సిన మెళకువలు తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మిరియాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిన్నారుల్లో నులిపురుగులు నివారించాలి



ఒంగోలు: విద్యార్థినితో టాబ్లెట్లు మింగిస్తున్న డాక్టర్ హిమబిందు



మద్దిపాడులో విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తున్న డాక్టర్ జగదీష్, హెచ్ఎం

మద్దిపాడు: చిన్నారుల్లో నులిపురుగుల నివారణ చాలా ముఖ్యమని మద్దిపాడు పీహెచ్‌సీ డాక్టర్ జగదీష్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లు మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 సంవత్సరాల్లోపు వారికి పొట్టలో నులిపురుగులు ఉంటే ఆకలి మందగించి విరేచనాలు కావడం, బరువు తగ్గిపోవడం, రక్తహీనత ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. వారిలో శారీరక ఎదుగుదల తగ్గి మానసిక లోపాలు వస్తాయన్నారు. నులిపురుగుల బారిన పడకుండా ఉండాలంటే పరిశుభ్రమైన నీరు తాగి చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తినే ముందు, తిన్న తర్వాత, మల విసర్జన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో ఉన్న 10,041 మంది విద్యార్థులకుగానూ 9,830 మందితో ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. 97 శాతం మందితో ఆల్బెండజోల్ మాత్రలు మింగించామని, మిగిలిన వారికి ఈ నెల 17వ తేదీ మాప్‌డే నిర్వహించి మాత్రలు మింగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం పెద్దిరెడ్డి కోటిరెడ్డి, సీహెచ్ఓ లలితమ్మ, ఎంపీహెచ్ఎస్ పద్మావతి ,బాల కోటయ్య, నాగేశ్వరరావు, ఏఎన్ఎం సుభాషిణి, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీవార్మింగ్ డే విజయవంతం

ఒంగోలు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేషనల్ డీవార్మింగ్ డే శుక్రవారం జరిగింది. స్థానిక హెల్త్ సెంటర్ నుంచి డాక్టర్ హిమబిందు హాజరై విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కలిగించారు. కాలేజీ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి ఆర్.వెంకట్రావు మాట్లాడారు. విద్యార్థులు మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.డేవిడ్‌రాజు మాట్లడుతూ సిబ్బంది స్టాఫ్ నర్స్ కలిసి విద్యార్థుల చేత ఆల్బెండస్ టాబ్లెట్లు మింగించినట్లు చెప్పారు. కాలేజీ అధ్యాపక సిబ్బంది డి.శ్రీవాణి, పి.వి. రమణారెడ్డి, ఎన్. బ్రహ్మయ్య, మోహన్, మాల్యాద్రి , మైథిలి పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనపై అవగాహన ఉండాలి

గాదెపాలెం (కొత్తపట్నం): కడుపులో తెలియకుండా నులిపురుగులు ఉత్పత్తి చెంది ఆరోగ్యం దెబ్బతిని ప్రాణహాని కలుగుతుందని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఎంపీపీ స్కూలులో సర్పంచ్ గాదె సుబ్బారెడ్డి అధ్వర్యంలో నులిపురుగుల మాత్రలను విద్యార్థులచే మిగించారు. ఎంపీడీవో మాట్లాడుతూ సున్నా నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు మిగించాలని కోరారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శద్ధ తీసుకోవాలన్నారు. ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కరవది పీహెచ్‌సీ పరిధిలో ఉన్న అన్నీ గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించారు. గుండాయపాలెం, ఉలిచి, కరవది, కరవది జూనియర్ కాలేజీ, త్రోవగుంట, ముక్తినూతలపాడు హైస్కూలులో విద్యార్థులతో మింగించారు. కరవది జెడ్పీ హైస్కూలు, జూనియర్ కాలేజీలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్.వాణి సర్పంచ్ డి.కోటేశ్వరరావు, ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని పాఠశాల్లో విజయవంతంగా పంపిణీ చేశామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వాణి తెలిపారు. పీహెచ్‌సీ వైద్యారోగ్య సిబ్బంది, ఏఎన్ఎలు, సచివాలయ ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు జయలక్ష్మి, సిరి, రాజేష్, శ్రీనివాసరావు, స్టాఫ్ నర్సులు భానుమతి, జ్యోతి, విక్టోరియా పాల్గొన్నారు. హెల్త్ సూపర్‌వైజర్లు అజిత, మాధవి పరిశీలించగా మెడికల్ ఆఫీసర్-2 సుందర్ ప్రసాద్ పర్యవేక్షించారు.



కరవదిలో ఆల్‌బెండజోల్ మాత్రలను మింగిస్తున్న మండల మెడికల్ ఆఫీసర్ వాణి



విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు మింగిస్తున్న ఎంపీడీవో డాక్టర్ సుజాత

సంప్రదాయాలు అలవర్చుకోవాలి

కొత్తపట్నం: దేశ ఆచారాలు, సంప్రదాయాలు అలవర్చుకోవాలని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత పేర్కొన్నారు. స్వతంత్ర భారత దేశం ఏర్పడి 76 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నా భూమి-నా దేశం అనే నినాదంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం గాదెపాలెం సర్పంచ్ గాదె సుబ్బారెడ్డి, సంకువారిగుంట కసుకూర్తి సుబ్బరత్నమ్మ, ఆలూరు పూనూరి మాధవి, గమళ్ళపాలెం బలగాని రమణమ్మ, వజ్జిరెడ్డిపాలెం బద్దేల జాలిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఎందరో మహానుభావులు, వీరులు త్యాగాలు చేసి, ప్రాణాలు అర్పించడం వలన ఇప్పుడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం వచ్చిందని వివరించారు. అనంతరం పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. గాదెపాలెం, సంకువారిగుంట, ఆలూరు, గమళ్ళపాలెం, వజ్జిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో మట్టిని సేకరించారు. ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: కరవదిలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూలులో ముఖద్వారం పక్కన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ డి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల జ్ఞాపకంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. డీపీవో మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నా మట్టి-నా దేశం కార్యక్రమం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని అందరూ పరిరక్షించాలని ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్కను నాటి భూమిని రక్షించాలని, మొక్కలు ఆక్సిజన్ విడుదల చేయడం ద్వారా మానవజాతి మనుగడ సాగుతుందన్నారు. అనంతరం కరవది జూనియర్ కాలేజీ ప్రాంగణంలో మొక్క నాటారు. అనంతరం భూమికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో విద్యార్థి ఒక్కో మొక్కను ఎంపిక చేసుకుని 75 మొక్కలను నాటి సంరక్షించి పర్యావరణాన్ని సమతుల్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, జూట్‌తో తయారు చేసిన బ్యాగ్‌లను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకొచ్చి వాడాలని కోరారు. సర్పంచ్ డి.కోటేశ్వరరావు, ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, ఈవోఆర్డీ మారెడ్డి రమణమ్మ, కార్యదర్శి నాగేంద్ర కుమార్, కార్యదర్శి-2 వేమా శ్రీలక్ష్మి, జెడ్పీ హైస్కూలు హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భూమికి వందనం కార్యక్రమంలో డీపీవో నారాయణరెడ్డి, ఎంపీటీసీ, సర్పంచ్



మట్టికి హారతి ఇస్తున్న జెడ్పీటీసీ రత్నభారతి అశోక్

నేలతోనే అందరి జీవితం ముడి ఉంటుంది

నాగులుప్పలపాడు: సకల జీవకోటికి ప్రాణాధారమైన నేల తల్లితోనే అందరి జీవితాలు ముడిపడి ఉన్నాయని జెడ్పీటీసీ యాదాల రత్నభారతి, ఆరోగ్యశ్రీ ట్రస్టు ప్రత్యేకాధికారి యాదల అశోక్ అన్నారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా డ్వామా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నా భూమి-నా దేశం, నేల తల్లికి వందనం- వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా గురువారం ఉప్పుగుండూరు జెడ్పీ పాఠశాలలో శిలాఫలకం వద్ద సెల్ఫీ దిగారు. అనంతరం మొక్కలు నాటి దేశ ఔన్నత్యాన్ని, ఐక్యతను చాటేలా గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో జయమణి, గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, ఏపీవో రవి బాబు, ఏపీఎం రవి, గ్రామస్తులు ఉన్నారు.

ఘనంగా శిద్దా జన్మదిన వేడుకలు



జీజీహెచ్ అధికారులకు వీల్ చైర్‌లు అందచేస్తున్న శిద్దా రాఘవరావు దంపతులు



క్రికెట్ కిట్ అందిస్తున్న శిద్దా సుధీర్

ఒంగోలు/ఒంగోలు మెట్రో/ఒంగోలు అర్బన్: మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ నాయకులు శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. భారీ కేక్‌ను సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి, కుమారుడు శిద్దా సుధీర్‌కుమార్‌తో కలిసి కట్ చేశారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్, రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఫోన్ చేసి తెలిపారు. జ్యోతి గ్రానైట్స్ ఆధ్వర్యంలో స్థానిక రిమ్స్ ఆసుపత్రికి వీల్ చెయిర్స్ బహూకరించారు. స్థానిక వైశ్య భవన్‌లో శిద్దా రాఘవరావు వేడుకలు జరిగాయి. జీజీహెచ్ సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్, ఆర్ఎంఓ చైతన్యవర్మ, జ్యోతి గ్రానైట్స్ పీఓఓ శివరాం తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య ఆత్మీయుల మధ్య కేక్ కట్ చేసిన శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు పార్టీలకు అతీతంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను, ఎంఎల్ఏ అన్నా రాంబాబు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ముందుంటామని హామీ ఇచ్చారు. అందరివాడు అనే పుస్తకాన్ని శిద్దా దంపతులు ఆవిష్కరించారు. పేదలకు నిత్యావసర సరుకులు పేద మహిళలకు చీరలు వారి చేతుల మీదుగా అందించారు. వాసవీ సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు శిద్దా నాగేశ్వరరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా సుధీర్‌కుమార్, అన్నా కృష్ణచైతన్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం సేవాదళ్ కమిటీ, ఆర్యవైశ్య అధ్యక్షులు రావూరి జనార్దన్, ప్రధాన కార్యదర్శి జలదంకి కృష్ణారావు, కోశాధికారి కొత్తూరి రంగనాయకులు, ఇమ్మడి శెట్టి సుబ్బారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, కనమర్లపూడి హరి , ఆర్యవైశ్య యువజన విభాగం నూతన కమిటీ రావిపూడి లక్ష్మీనారాయణ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని మండలాలనుంచి ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, ఆర్యవైశ్య మహిళా నాయకులు పాల్గొన్నారు. స్థానిక లార్డ్ కృష్ణా షటిల్ అకాడమీ ఆధ్వర్యంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శిద్దా రాఘవరావు కేక్ కట్ చేశారు. లార్డ్‌కృష్ణా షటిల్ అకాడమీ వ్యవస్థాపకులు అద్దంకి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షులు మహంకాళి వెంకటశేషయ్య, కార్యదర్శి గంజ రంగనాథ్ కార్యవర్గ సభ్యులు, మద్దులూరి హరిప్రేమనాథ్, మైనంపాటి సాయికుమార్, వేద పురోహితులు రాజేష్ శర్మ, మహంకాళి మురళి, ఫణికుమార్ శర్మ, విశ్వనాథ్ శర్మ, ఆలయ అర్చక స్వామి రాము శర్మ, వేద ఆశీర్వచనం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

చీమకుర్తిలో శిద్దా జన్మదిన వేడుకలు...

చీమకుర్తి: వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలను చీమకుర్తిలోని హరిహర్‌క్షేత్రంలో పలు రకాల సేవా కార్యక్రమాలతో గురువారం ఘనంగా జరుపుకున్నారు. క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్లను రాఘవరావు తనయుడు శిద్దా సుధీర్ చేతుల మీదుగా అందించారు. చీమకుర్తి మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పలు పాఠశాలల్లోని 150 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందించారు. బధిరుల పాఠశాలలోని విద్యార్థులకు శిద్దా అభిమానుల సమక్షంలో అన్నదానం చేశారు. తొలుత శిద్దా రాఘవరావు ఆయన సతీమణి లక్ష్మీపద్మావతి, కుటుంబ సభ్యులతో కలిసి హరిహరక్షేత్రంలో కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి హాజరై శిద్దాకు శుభాకాంక్షలు తెలుపగా, గోల్డెన్ గ్రానైట్ సిబ్బంది, పలువురు స్థానిక నాయకులు శిద్దా దంపతులను సత్కరించారు.

జీజీ హెచ్‌కు వీల్‌చైర్‌లు అందజేత

ఒంగోలు అర్బన్: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల చేతుల మీదుగా జీజీహెచ్‌కు 10వీల్ చైర్‌లు అందజేశారు. గురువారం శిద్దా జన్మదినం సందర్భంగా జ్యోతి గ్రానైట్ సంస్థ సమకూర్చింది. శిద్దా మాట్లాడుతూ రిమ్స్‌లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. శిద్దా సుధీర్‌బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్, ఆర్ఎంఓ చైతన్యవర్మ, జ్యోతి గ్రానైట్స్ సీఓఓ శివరాం పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి

హోటల్ నోవాసిస్ ప్రారంభం



హోటల్‌ను ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, జంకె

ఒంగోలు: హోటల్ నోవాసిస్‌ను జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ గురువారం ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అధునాతన హంగులతో హోటల్‌ను ఏర్పాటు చేసిన.. చైర్మన్ బాలిన చెంచురామయ్య, మేనేజింగ్ డైరెక్టర్ బాలిన శ్రీమన్నారాయణను అభినందించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సింగరాజు మీనా వెంకట్రావు, ఆర్టీసీ ఆర్ఎం బి.సుధాకరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అయినా బత్తిన ఘనశ్యాం, గొర్రెపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని హోటల్ వినియోగదారుల అభిమానాన్ని చూరగొని త్వరగా మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

సాంకేతిక వాడకంపై మాగుంట ప్రశ్న

ఒంగోలు: దేశంల నీటి రంగంలో స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇండియా వాటర్ పిచ్ పైలెట్ స్టార్టప్ కాంక్లేవ్ కార్యక్రమ నిర్వహణ గురించి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయక మంతి కౌశల్ కిషోర్ సమాధానం ఇచ్చారు. ప్రతి స్టార్టప్‌కు రూ. 20 లక్షలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 221 దరఖాస్తులు వచ్చాయని, వాటిల 76 స్టార్టప్ కంపెనీలను నిర్వహణ భాగస్వాములుగా ఆమోదించి నీటి భదత్వపై 2022 సెప్టెంబర్ 9వ తేదీ జరిగిన సమావేశానికి కూడా ఎంపిక చేశామన్నారు.

ఆర్యవైశ్య జిల్లా యువజన అధ్యక్షునిగా కొంజేటి

నాగులుప్పలపాడు: ఆర్యవైశ్య యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా 2023-24 ఏడాదికి కొంజేటి సురేష్‌బాబు ఎన్నికయ్యారు. ఒంగోలులోని వైశ్యాభవన్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సురేష్ బాబుకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు చేతుల మీదుగా నియామకపత్రం అందజేసి అభినందించారు.

సమగ్ర వ్యవసాయ విధానంపై ఎమ్మెల్యే టీజేఆర్ సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్

చీమకుర్తి: ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల సాగుకు సంబంధించి సమగ్ర వ్యవసాయ విధానంపై ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు వ్యవసాయాధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఒంగోలులోని తన కార్యాలయంలో ఏడీఏతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల వ్యవసాయాధికారులతో రైతులు సాగు చేసే పంటలపై సమీక్షించారు. గత టీడీపీ పాలనతో పోలిస్తే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రైతులకు కలిగిన ప్రయోజనాలను వివరిస్తూ గణాంకాలు తయారు చేయాలని అధికారులను ఎమ్మెల్యే టీజేఆర్ ఆదేశించారు.

సైడు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న దుంపా చెంచిరెడ్డి

చీమకుర్తి: సంతనూతలపాడు మండలం ఎండ్లూరులో రూ.15 లక్షలతో సైడు కాలువ నిర్మాణానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ చేతుల మీదుగా గురువారం శంకుస్థాపన చేశారు. డీఎంఎఫ్ నిధులు రూ.10 లక్షలు, సీఎండీఎఫ్ గ్రాంట్ రూ.5 లక్షలతో సైడు కాలువ నిర్మించేందుకు శంకుస్థాపన చేసినట్లు వారు తెలిపారు. స్థానిక ఎంపీటీసీ కే వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

మాదాసుకు ఎమ్మెల్యే టీజేఆర్ నివాళి



మాదాసు వర్ధంతి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

నాగులుప్పలపాడు: చనిపోయిన తర్వాత కూడా పేదల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి కామ్రేడ్ మాదాసు కృష్ణమూర్తి అని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. మాదాసు కృష్ణమూర్తి 15వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉప్పుగుండూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, మాదాసు రాంబాబు, ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, కొంజేటి సురేష్, పెంట్యాల శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ...

ఉప్పుగుండూరు గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో మూడు రోజుల కిందట మరణించిన వలంటీర్ కట్టా వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, తవనం స్నేహ కుటుంబ సభ్యలను ఎమ్మెల్యే టీజేఆర్ పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రావాల్సిన పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ

ఒంగోలు సబర్బన్: నగరంలోని రెండు డివిజన్లలో సీసీ రోడ్ల నిర్మాణలకు గురువారం నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు భూమి పూజ చేశారు. పలు కాలనీల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, 37వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, 39వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ తిరుపతిరావు, ఎంఈ కె.మాల్యాద్రి, డీఈ గణపతి, ఏఈ చంద్రశేఖర్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్‌కు తిరుగు జవాబు

తేది :30.07.2023న ఒంగోలుకు చెందిన న్యాయవాది శ్రీ యస్.మోహన్‌దాస్ గారు తన క్లయింటు ఒంగోలు మామిడిపాలెం వాసి **గుంటూరి దేవయ్య కుమారుడు ప్రభుదాస్** గారి తరుపున ఇచ్చిన పబ్లిక్ నోటీస్‌నకు మా క్లయింట్లు ఒంగోలు నివాసం **గద్దం చెంచయ్య కుమారుడు సుబ్బారావు**, మరితరులు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

మామిడిపాలెం సర్వే నెం.91/3 పూర్తి విస్తీర్ణం ఎ.3-23 సెంట్లు వెంగముక్కపాలెంకు చెందిన పెద్దిరెడ్డి వెంకటరెడ్డిది కాగ అందులో నుండి ప్రభుత్వం వారు బైపాస్ రోడ్డు నిర్మాణం నిమిత్తం ఎ.1-48 సెంట్లు తీసుకొని నష్టపరిహారంను వెంకారెడ్డికి చెల్లించారు. మిగిలిన 1-75 సెంట్లును వెంకారెడ్డి మరియు ఆయన కుమారుడు వెంకటేశ్వర రెడ్డి వారి అవసరాల నిమిత్తం తేది 16.09.1968 న గద్దం కృష్ణారావు గార్కి అమ్మి డబ్బులు తీసుకొని నం.**2197/1968** ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విక్రయ పత్రంను వ్రాయించి, రిజిస్ట్రేషన్ చేయించి అదే రోజున స్వాధీనం చేసియున్నారు. అప్పటి నుండి వారి కుటుంబానికి ఒక్క సెంటు భూమి కూడా మిగిలిలేదు.

వెంకారెడ్డి ఉరఫ్ వెంకటరెడ్డి గారు సదరు ఆస్తిపై తేది.02.12.2004 న ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో **1007/2004** నంబరున సివిల్ దావాను పర్మినెంట్ ఇంజెంక్షన్ ఉత్తర్వులు కొరకు గద్దం వెంకట కృష్ణారావు మరితరులపై దావా దాఖలు చేయగా, సదరు దావా నిల్వలో వుండగా పెద్దిరెడ్డి వెంకారెడ్డి కాలం చేయగా అతని వారసులుగా తన కుమారుడు పెద్దిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, భార్య వెంకట సుబ్బమ్మ, 2,3 వాదులుగా దావాలో చేరి దావాను నడిపించారు. విచారించిన కోర్టు తేది 06.11.2019 న సదరు దావాను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. కావున సదరు ఆస్తిపై వారికి ఎలాంటి హక్కు లేదు.

మా క్లయింట్లు మరితరుల స్వాధీనుభవంలో మొత్తం ఆస్తి వుంది. ప్రహరీ గోడలు నిర్మించుకొని, గేటు పెట్టుకొని, వ్యవసాయేతర భూమిగా కొంత మార్పు చెంది, సర్వహక్కులతో అనుభవిస్తున్నారు. తేది 07.08.2023 నాడు గుంటూరి ప్రభుదాస్‌కు, వారి న్యాయవాది శ్రీ ఎస్. మోహన్‌దాస్ గార్కి మరియు పెద్దిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి గారికి సవివరముగా తిరుగుజవాబు ఇవ్వటమైనది.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పెద్దిరెడ్డి వెంకటేశ్వర రెడ్డికి నోటీస్ షెడ్యూలులో మిగిలి ఒక్క సెంటు భూమి కూడా లేదు. అతని వద్ద నుండి కొనుగోలు చేసిన వారికి హక్కులు రావు. మీలో మీరు వ్రాసుకునే అగ్రిమెంట్లు / డాక్యుమెంట్లు మా క్లయింట్లను బద్ధగించజాలవు.

ఒంగోలు.
తేది: 10.08.2023

యత్తపు కొండారెడ్డి, న్యాయవాది,
ఒంగోలు -2, సెల్: **99890 48868**